తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
09 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# "గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్"

## ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు చేతిరాత పరీక్షలు

## విద్యార్థులకు డిక్షనరీలను బహుకరించిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ జగదీశ్వర్..



**కరీంనగర్, అక్టోబర్ 08 (జనంసాక్షి) :** బుధవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మానకొండూర్ లో విద్యార్థులకు చేతి రాత పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ... మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాల లో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు చేతిరాత పోటీలు నిర్వహించి రాతలో మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 10 మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, శంకర్ నారాయణ డిక్షనరీలను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.శైలజ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.శైలజ మాట్లాడుతూ... విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లు, కంప్యూటర్లు వాడటం వలన కుదిరించి రాయలేకపోతున్నారని, విద్యకు సంబంధించిన వాటి కోసమే వాడాలని సూచిస్తూ, తరచుగా రాస్తూ ఉంటే అందమైన రాత వస్తుందని, భవిష్యత్తులో ఉద్యోగాల డిస్క్రిప్టివ్ పరీక్షలలో చేతిరాత చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు. అనంతరము పాఠశాల ఉపాధ్యాయ బృందము బహుమతులు పొందిన పి.రిషిక, ఎస్సాత్విక్, ఎస్. నవ్య శ్రీ , జి.అక్షిత, ఎం. సహస్రిక, కె. సాహిత్య, ఎం. వర్షిని, ఎం. షైనీ, సుమియా అంజుమ్, వి.లక్ష్మీ ప్రసన్న లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్ నరసయ్య, పి.రవీందర్, రాజేష్ కుమార్, హిమబిందు, భాను ప్రకాష్, జ్యోతి, సుల్తానా, సరస్వతి, సంజీవయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## కళ్యాణ్ నగర్ లో నాణ్యత లోపంతో రోడ్లు నిర్మించిన కాంట్రాక్టర్ ను బ్లాక్లిస్టులో పెట్టాలి..

**- నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి..**

**- జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో లక్ష్మీ నగర్ మరియు కళ్యాణ్ నగర్ ఏరియాలో రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు స్థానిక కాంట్రాక్టర్లను కాదని హైదరాబాద్కు చెందిన సుధాకర్ ఇన్ఫ్రా కంపెనీ రోడ్డు నిర్మాణ బాధ్యతలు కేటాయించడం జరిగింది సదర్ కంపెనీ రోడ్లు నిర్మించిన రెండు నెలల్లోనే నాణ్యత లోపం వల్ల రోడ్లపై పూర్తిగా కంకర తేలిపోయి కనబడుతుందని ఇంతటి నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా రోడ్ల నిర్మించిన సదర్ కాంట్రాక్టర్ పై చీటింగ్ కేసు నమోదు చేయడంతో పాటు వారిని బ్లాక్లిస్టులో పెట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కాపూర్ సూర్య డిమాండ్ చేశారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి సుమారు రెండు కోట్ల రూపాయల పనులు ఈ కంపెనీకి కేటాయిస్తే దురాశకు పోయి నాణ్యత లోపంతో నిర్మించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు కార్పొరేషన్ కమిషనర్ జిల్లా కలెక్టర్ క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు చెక్ చేయడంతో పాటు ప్రత్యక్షంగా ఈ రోడ్లను సందర్శించి సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు వెంటనే బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని వారు కోరారు. రోడ్ల నిర్మాణ సమయంలో పర్యవేక్షించాల్సిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు గాడిద పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు? కార్పొరేషన్ ప్రాంతంలో అనేకమంది కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ స్థానిక కాంట్రాక్టర్లను కాదని బయటి కాంట్రాక్టర్కు పనులు అప్పజెప్పితే రోడ్లను అస్తవ్యస్తంగా నిర్మాణం చేయడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన ఎమ్మెల్యే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు వెంటనే సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.

## పోచారం ప్రాజెక్టును సందర్శించిన కేంద్ర బృందం

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 8 జనంసాక్షి.**
మండలంలోని ఆగస్టు 27న కురిసిన అతి భారీ వర్షాలకు పోటెత్తిన వరదతో మంజీరా నది ముంపుకు నాగిరెడ్డిపేట్ మండలంలో పోచారం,గోలిలింగాల, మాల్తుమ్మెద, చినూర్,వాడి నాగిరెడ్డిపేట,వెంకంపల్లి, బంజర తాండ,తాండూర్, మాటూర్,మాసంపల్లి గ్రామాలలో జరిగిన పంట నష్టం,నేషనల్ హైవే 765 డి రోడ్డు ధ్వంసమైన ప్రాంతాలను కేంద్ర బృందం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్తో కలిసి కేంద్ర బృందం సభ్యులు పీకే రాయ్ జెయింట్ సెక్రటరీ హోమ్ అఫైర్స్ నేతృత్వంలో మహేష్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్ సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ బైరి మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి శశివర్ధన్ రెడ్డి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ హైదరాబాద్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్, ఆర్అండ్బిఈ మోహన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు,ఏవో సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బ్లూ కోల్టు ప్రారంభించిన ఎస్సై చదువాల తిరుపతి



**సైదాపూర్ అక్టోబర్ 8 (జనంసాక్షి)**
సైదాపూర్ ఎస్సై చదువాల తిరుపతి బ్లూ కోల్ట్స్ విధులను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఎంపిక చేసిన మహిళా పోలీసులకు ప్రభుత్వ స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని తెలిపారు. వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని ప్రాంతాలలో మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసుల సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎస్సై వెల్లడించారు. మహిళల భద్రతకు, ప్రజలకు మరింత చేరువగా పోలీసులు ఉండటానికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి గౌడ్, మహిళా కానిస్టేబుల్ పూజ పాల్గొన్నారు.

## వీణవంక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్న ఎంపీడీఓ మెరుగు శ్రీధర్



**వీణవంక అక్టోబర్ 8 (జనంసాక్షి)**
వీణవంక మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ,ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాల నామినేషన్లు గురువారం రోజు నుండి స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ మెరుగు శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ వివరాలు వెల్లడించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ప్రాదేశిక నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు, ఉదయం10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోమొదటి అంతస్తులోఎంపీటీసీలకు సంబంధించి నాలుగు క్లస్టర్లలో 14 ఎంపీటీసీ స్థానాలకు,గ్రౌండ్ ఫ్లోర్లో జడ్పీటీసీలకు సంబంధించి ఆర్వోలకు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు.పోటీ చేసేవారు ఎవరయితే ఉన్నారో వారి యొక్క ఓటరు జాబితా ప్రకారం వివరాలు సేకరించుకొని అవసరమైన ధృవీకరణ పత్రాలు జతపరిచి మండల పరిషత్ కార్యాలయంలోఆర్వోలకు అందజేయాలని అన్నారు.ఈ నెల 12న నామినేషన్ల పరిశీలన, సాయంత్రం అర్హులైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా 13న అప్పీళ్ళు,14న అప్పీళ్ళ పరిష్కారం, 15న ఉపసంహరణ,మధ్యాహ్నం 3 గంటలకు పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ,23న పోలింగ్,వచ్చే నెల 11న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ ఫక్కీలో.. చోరీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 08 (జనంసాక్షి):**
స్కూటీ డిక్కీలో పెట్టిన డబ్బులు సినీ పక్కీలో భారీ నగదు చోరీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ గ్రామానికి చెందిన కొడుగొల్ల రాజేశ్వరి అనే మహిళ బ్యాంకులో బంగారం కుదువపెట్టి తెచ్చిన రూ.లక్షన్నర నగదును స్కూటీ డిక్కీలో పెట్టి వసతి గృహంలో పనిచేసేందుకు వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి స్కూటీ డిక్కీలో డబ్బులు కనిపించలేదు. అప్పటికే లక్షన్నర నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఆందోళన చెందిన బాధితురాలు రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# స్థానిక సంస్థలలో ఎగిరేది గులాబీ జెండానే

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



**పిట్లం అక్టోబర్07,(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి జుక్కల్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నాడు సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు ఎంపిక చేసిన వ్యక్తికి మాత్రమే పార్టీ నుండి టికెట్ ఇచ్చి అన్ని విధాల ముందుకు తీసుకెళ్తాం అని సూచించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.అలాగే లంబాడా హక్కుల పోరాట సమితి వాళ్ల లిపి కోసం పోరాటం చేస్తే,కేంద్రం వద్దకు తీసుకెళ్ళి ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని,ప్రతి ఒక్కరిని గౌరవించే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ఉండేదని అన్నారు.ప్రతి గ్రామంలో కేసీఆర్ చేసిన పనులు ప్రజలకు గుర్తుంటాయి అని అన్నారు.అలాగే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత మనదే అని పేర్కొన్నారు.మైనార్టీ పాఠశాలలు,206 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.ప్రతి భారత రాష్ట్ర సమితి నాయకుడు,కార్యకర్త ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి విజయం సాధించాలని తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఆయా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (జనం సాక్షి)**జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి సిపిఎం పార్టీ పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు.పార్టీ పోటీలో లేని దగ్గర లౌకికవాదులకు ప్రజా స్వామిక వాదులకు పోటీ చేసే ఇతర కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు మద్దతు ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అవకాశం ఉన్నచోట్ల సర్పంచ్ స్థానాల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు , కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని , పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. రాను ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నరసింహులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, జిల్లా కమిటీ సభ్యులు ఖలీల్, రవీందర్. అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం

**ముస్తాబాద్ అక్టోబర్ 8( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు సిపిడిఓ ఉమారాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసం . కార్యక్రమం ఇందులో భాగంగా గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, 0-5 సం పిల్లలని బరువు తీయడం వారిలో , పిల్లలను గుర్తించడం, 3-6 సం పిల్లలకి ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంజలి, అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

# బాకీ కార్డు పేరుతో దుష్ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ బాబు



**గోదావరిఖని, జనంసాక్షి :** బాకీ కార్డు పేరుతో దుష్ప్రచారం.. కుటిల రాజకీయ ప్రయత్నాలు మానాలని బా రా స నాయకులకు హితవు చెప్పారు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ పేర్కొన్నారు.బా రా స పార్టీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డు పేరుతో విష ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకోవాలి అని చూస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం నిరంతరం కృషి చేస్తుంది. అందుకు నిదర్శనం. ఉద్యోగ నియామకాల భర్తీ కోసం నోటిఫికేషన్ లు వెంట వెంటనే రావడం ఇది నిరుద్యోగ యువత కు పెద్ద ఊరట పేదలకు ఉచిత విద్యుత్ ఉచిత వైద్యం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలు అర్హులకు 10 లక్షల రూపాయల విలువైన వైద్య సేవలు ఉచితం తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. ఇలా అనేక రకాల హామీలు అమలు చేయడం కోసం చిత్త శుద్ధితో కృషి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ అన్నారు. గత పది సంవత్సరాల అధికారంలో ఉన్న బా రా స ప్రభుత్వం అనేక రకాల హామీలు అమలు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేసి రాష్ట్ర ప్రజలకి తీవ్ర అన్యయచేసింది. దళితుల కు మూడు ఎకరాల భూమి దళితున్ని ముఖ్య మంత్రిని చేస్తాం. ఇంటికో ఉద్యోగం ఇలా అనేక రకాల హామీలు అమలు చేయకుండా తలంగాణ ప్రజల కు అన్యాయం చేసి ఉద్యోగ నియామకాల భర్తీ లో తీవ్ర అన్యయచేసింది బా రా స ప్రభుత్వం కాదా అని బా రా స పార్టీ ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలి అనీ లేకుంటే రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును ఉపయోగిస్తూ ప్రజలే మీకు తగిన గుణపాఠం నేర్పుతారని. రాష్ట్రం లో ప్రజా పాలన అన్ని వర్గాల ప్రజలు ఆమోదం తెలుపుతున్న విషయం గుర్తెరగాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ లు అన్నారు

# దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా ఉంది కేంద్ర ప్రభుత్వ తీరు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (జనం సాక్షి)** దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది కేంద్ర ప్రభుత్వ తీరు సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కామారెడ్డి జిల్లాలో ఆగస్టు 26 27 తేదీలలో వచ్చిన భారీ వరదల వల్ల జాతీయ రహదారులతో సహా మార్గాలన్నీ ధ్వంసం అయ్యాయని వంతెనలు చెక్ డ్యాములు కొట్టుకుపోయి పల్లెలు పట్టణాలు అంటూ తేడా లేకుండా జలదిగ్బంధంలో చిక్కుకుపోయి రైతుల కష్టార్జిత మంత వర్షార్పణమై నీటిలో కొట్టుకుపోయిందని అన్నారు.రెండవ వైపు జలదిగ్బంధంలో వరద ఉధృతిలో చిక్కుకున్న గ్రామాలు పట్టణాల్లోని నివాస ప్రాంతాల్లో ఉన్న ప్రజలు రోజుల తరబడి విద్యుత్ లేక నీళ్లు లేక తిండి లేక నానా అవస్థలు పడ్డారని అన్నారు.ప్రధానంగా జిల్లా కేంద్రంలోని జి ఆర్ కాలనీ, కౌండిన్య కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, బతుకమ్మ కుంట, టీచర్స్ కాలనీ, గాంధీనగర్ లాంటి నివాస ప్రాంతాలు వరద నీటితో నిండిపోయి ఇండ్లలో ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులతో సహా అన్ని రకాల వస్తువులన్నీ చెడిపోయి పిల్లల బుక్స్ పనికిరాకుండా పోయి ఒక్కొక్క కుటుంబానికి 10 నుండి 15 లక్షల నష్టం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి స్పందించిన తీరు బాగున్న బాధితులకు నష్ట పరిహారం అందించడంలో విఫలమైందని అన్నారు.ఇక కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించిన తీరు కామారెడ్డి ప్రజలను అవమానపరిచేదిగా ఉందని అన్నారు. ఇప్పటికైనా సందర్శనకు వచ్చిన కేంద్ర బృందానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40000 చొప్పున వరదతో ఇంటి సామాన్ నష్టపోయిన ప్రజలకు కుటుంబానికి మినిమం 10 లక్షల చొప్పున అందరికీ తగిన నష్టపరిహారాన్ని వెంటనే ప్రకటించి అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు.జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీ రామ్ నాయక్, కొత్త ఉదం, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

**ముస్తాబాద్ అక్టోబర్ 8( జనం సాక్షి):**హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన పత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అని కనీస జ్ఞానం లేకుండా సోయి మరిచిపోయి ఆవేశంతో ఊగిపోతూ .మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి పై చేసిన అనుచితవాక్యాలను ఖండించిన ముస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్మెట రాజు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా దళితులనే గౌరవం లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి చెప్పకుంటే పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు డబ్బులు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు కొమ్మెట రాజు. ఈ కార్యక్రమంలో చుంచు మల్లన్న, నల్ల బుచ్చయ్య, చుంచు సుదర్శన్, నల్ల రాజయ్య, కొల్లూరి నరసయ్య, బట్టు శంకర్, బడుగు బిక్షపతి, సాకలి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు



# అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 08,(జనం సాక్షి)** తల్లిపాల గురించి అవగాహన సదస్సు ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా అంగన్వాడి కేంద్రం లో బుధవారం రోజున నిర్వహించగా, ముఖ్య అతిథిగా హెల్త్ సూపర్వైజర్ సుశీల పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రు పాలు తాగించాలని, మంచి నీళ్ల వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తల్లులు ఆకుకూరలు ప్రతిరోజు ఒక గుడ్డు పాలు తీసుకోవాలని అన్నారు. తల్లి బిడ్డ ఇద్దరు సురక్షంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వై సంజీవరాణి, కంఠం రమ్య, బైన జలజ, కోటి రాధా, కంఠం నవ్య, బూస మనిషా, దుద్దుల సుమలత, మట్టెల తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి అమానుషం

### సమతా సైనిక దళ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్

**గోదావరిఖని, జనంసాక్షి :**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ. భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐగవాయిపై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని సమతా సైనిక దళ్ డిమాండ్ చేస్తోందన్నారు. సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టుప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదుల పైజరిగిన దాడి అని తెలిపారు. ఈ ఘటన వెనుకహిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగాకనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే బీజేపీకిసిగ్గుచేటని తెలిపారు. జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని, ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు, భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.



### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**ముత్తారం అక్టోబర్ 08(జనంసాక్షి)** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల పోషలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాగా ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ మండల, అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కలసి బుధవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషలు మృతి చెందడం బాధాకరమని అన్నారు. మృతిని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య తోపాటు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు

## రైల్వే స్టేషన్ సందర్శించిన కమర్షియల్ మేనేజర్ సిపాలి



**రామగుండం, జనంసాక్షి :**రామగుండం రైల్వే స్టేషన్ కి ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇట్టి పాండి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిపాలి రామగుండం రైల్వే స్టేషన్ సందర్శించినారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించరు. అనంతరం ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కి పూల బొకేను అందించి, పలు సమస్యలు పైన మెమోరాండాన్ని అందించి అనగా నెంబర్ 2 అండ్ 3 ప్లాట్ఫారం పైన టాయిలెట్స్ నిర్మించాలని వినతి పత్రాన్ని అందించారు అనమాస శ్రీనివాస్ జీన్స్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ కమిటీ మెంబర్ లక్ష్మణ్. మంచర్ల వినోద్ పాల సురేష్ దండగుల రమేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు రహీం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టి,ఎల్ఎం,మేళాకు ఎంపికైన ఉపాధ్యాయుడు



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 8 (జనం సాక్షి)**సిరిసిల్ల గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లాస్థాయి టి ఎల్ ఎం మేళాలో తెలుగు విభాగంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ కు చెందిన ఉపాధ్యా యుడు వాసాల హరిప్రసాద్ ఎస్, జి, టి తయారుచేసిన టి ఎల్ ఎం ఉత్తమ ప్రదర్శనతో త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దూస రఘుపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంపాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

### రమేష్‌ను పరామర్శించిన.కొండూరి రవీందర్ రావు



**గంభీరావుపేట సెప్టెంబర్ 08 (జనం సాక్షి ):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన, వీరబోయిన రమేష్, నిన్నటి రోజు బైక్ పై నుండి కింద పడడం తో, కాలుకు దెబ్బ తగలడంతో బుధవారం రోజు నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పరామర్శించారు, వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ వార్డ్ మెంబర్, బండా రమేష్, సీనియర్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ అంటేనే మోసం: బీఆర్ఎస్ నాయకులు చందర్

**రామగుండం, జనంసాక్షి :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అడ్డగోలు హామీలిచ్చి మోసం చేసిందని. కాంగ్రెస్ అంటేనే మోసం అని. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం రాత్రి అంతర్గాం మండలంలోని ఆకనపల్లి. విస్సంపేట. పొట్యాలా. మద్దిర్యాల గ్రామాలలో నాయకులు కౌశిక హరితో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణి చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో నాయకులు కోల సంతోష్. అభిషేక్ రావు తదితరులు ఉన్నారు.

### నీట్ లో ర్యాంక్‌లు సాధించి..



### యంబిబియస్‌లో సీటు సాధించిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట

## ఆర్ జి.1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్

**గోదావరిఖని, జనంసాక్షి :**ప్రతి ఏడాది అందించే మెరిట్ స్కాలర్ షిప్.. ఫీజు రీయింబర్స్ మెంట్ చెక్ లను రామగుండం ఏరియా-1 జి.యం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా ప్రోత్సాహక చెక్ లను జియం చేతుల మీదుగా విద్యార్థులకు అందించటం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సుధాకర్ ఏరియ హాస్పిటల్ లో పని చేయుచున్న వారి కుమార్తె శ్రీహర్షిత నీట్ లో స్టేట్ ర్యాంక్ 2590, యం.బి.బి.యస్ సిద్దిపేట మెడికల్ కాలేజి, మరియు దేవాజి సేక్యురిటి గార్డు యస్.అండ్ పి.సి గారి కుమార్తె వైష్ణవి, స్టేట్ ర్యాంక్ 3570 రాజీవ్ ఇనిస్తుట్ అదిలాబాదు మరియు టి. మణెమ్మ స్టాఫ్ నర్స్ కుమారుడు చందన్ కుమార్ జి.యం.యన్.యల్, యం.బి.బి.యస్ నల్గొండ మెడికల్ కాలేజిలో నీట స్టేట్ ర్యాంక్ 3619 వీరికి మెరిట్ స్కాలర్ షిప్ చెక్ లు 16, 000 రూ. అందించటం జరిగింది. వీరికి ఫీజు రీయింబర్స్ క్రింద ప్రతి సంవత్సరము చదువు పూర్తీ అయ్యేంత వరకు రూ.16.000 వేల చెక్ లను అందించటం జరుగుతుందని తెలిపారు. జి.ఎం మాట్లాడుతూ చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని అభినందించారు. సింగరేణి లో పని చేయుచున్న ఉద్యోగుల,అధికారుల పిల్లలు ఉన్నత చదువులలో రాణించుటకు కృషి చేయుచున్న వారి తల్లి దండ్రులను అభినంధించారు. ఇదే స్ఫూర్తి ని మిగతా వారు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి రాజు. ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏజియం ఐఇ అంజనేయులు పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివై పియం వేణు, సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు గాను మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత ఒక శ్రీధర్ బాబుకి దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి, ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి, మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య, కోశాధికారి కావేటి శ్రీనివాస్, కార్యదర్శి చేని రవి, గుంటుపల్లి సతీష్, కావేటి పెద్ద సమ్మయ్య, కావేటి సారయ్య, కావేటి రాంబాబు, ముద్ర కోలా రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 8 జనం సాక్షి**...మండలంలోని పల్లె బోగుడ తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నంద్యా నాయక్ కుమార్తె వివాహ వేడుకలు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్ జరగడంతో నాగిరెడ్డిపేట మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దివిటి కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,నాయకులు రామచంద్రారెడ్డి,బన్సీ,శ్రీరామ్ గౌడ్,వజ్ర నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి..అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం

### ఖని డిపో మేనేజర్ ఎం.నాగభూషణం



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రముఖ పుణ్యక్షేత్రాలు అరుణాచలం, తిరుపతి కి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. నాగభూషణం ఒక ప్రకటన తెలిపారు.అక్టోబర్ 12న మధ్యాహ్నం రెండు గంటలకు గోదావరిఖని నుండి బయలుదేరే ఈ బస్సు 13న ఉదయం కాణిపాకం చేరుకొని, దర్శనం అనంతరం మధ్యాహ్నం వరకు వెల్లూర్ గోల్డెన్ టెంప్ ల్ కు చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం వరకు అరుణాచలం చేరుకొని గిరిప్రదక్షిణ, అరుచలేశ్వరుడి దర్శనం అనంతరం అక్కడ బస చేసి మరునాడు ఉదయం అరుణాచలం నుండి బయలుదేరి 14న మధ్యాహ్నం వరకు తిరుపతికి చేరుకుంటుందన్నారు. అక్కడ కలియుగదైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం తిరుపతి నుండి బయలుదేరి అక్టోబర్ 16 రాత్రి వరకు గోదావరిఖని చేరుకుం టుందని అయన వివరించారు. ఈ సర్వీసుకు చార్జి పెద్దలకు రూ.5500 ల రూపాయలు పిల్లలకు రూ.4200 రూపాయల ఛార్జి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వివరాలకు 7013504982, 7382847596 గల నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## సింగారం గ్రామంలో పోషణమహోత్సవం



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 08, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండ లంలోని సింగారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం సందర్భంగా మహోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీటిచర్లు మాట్లాడుతూ ధాన్యాలు, చిరుధాన్యాలు గురించి వాటియొక్క ఉపయోగం గురించి చిన్నారుల తల్లులకు వివరించారు. ఏ సీజన్‌లో ఏం తినాలని తల్లులకు సూచించారు. ఆకుకూరగాయలు కోసిన తర్వాత కడగకుండా ముందే కడిగి కోయాలని, నూనె పదార్థాలతో వేపుడు లాంటివి చేయకుండా తక్కువగా ఉడికించి తినాలన్నారు. ఈ సీజన్‌లో దొరికే జామ, నిమ్మ, సీతాఫలంలాంటి పండ్లు అపోహలతో తినకుండా ఉండకూడదన్నారు. అంగన్వాడీ సెంటర్లలోని బాలమృతం, ప్లేస్, గ్రుడ్లు లాంటివి తప్పకుండా పిల్లలకు తినిపించాలని వారిలో పోషణ లోపం రాకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబందాహారం మొదలు పెట్టాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సులోచన, కృష్ణవేణి, కవిత, నర్మద, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం హక్కు, బాధ్యత

### జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్




**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 08, (జనం సాక్షి) :** మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం తన హక్కు మాత్రమే కాదని, బాధ్యత కూడా అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ విషయాన్నైన తేలికగా తీసుకుంటే మానసికంగా ఇబ్బందులకు గురికారన్నారు. యువత చదువుపైన దృష్టి పెడుతూ క్రీడాల్లో రాణిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్‌రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఎడపల్లి, అక్టోబర్ 8 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ దత్తాద్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను ప్రతి ఒక్క రైతు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసి పొందాలని ఆయన అన్నారు. దళారులకు తమ ధాన్యాన్ని అందించి మోసపోవద్దని ఉద్దేశంతోనే ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని రైతులు గ్రహించి తమ ధాన్యాన్ని కొనుగోలు . ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రాజేందర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగలంటే అంత చులకనా?

### మంత్రి పొన్నం మీకంత దురహంకారమెందుకు

### మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు బహిరంగ క్షమాపణ చెప్పు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 08 (జనం సాక్షి) :**తెలం గాణలో బడుగు బలహీన వర్గాల కోటాలో మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ కు నిరంతరం సామాజిక న్యాయం కోసం పరితపిస్తూ పోరాడుతున్న మాదిగ జాతి పట్ల ఇంత చులకన భావం, ఇంత దురహంకారం ఎందుకో తెలుపాలని లేదంటే బేషరతుగా మాదిగ జాతి కి క్షమాపణ లిచెప్పాలని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం, రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని కోరుకుంటూ పోరాడుతున్న మాదిగ జాతిలో పుట్టిన బిడ్డ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను దురహంకారంతో దూషిస్తూ మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఏ వర్గ ప్రయోజనాల కోసమో ఉన్నారో చెప్పాలని, లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మీ వ్యక్తిగత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాదిగ జాతి పట్ల మా జాతి మంత్రి పట్ల పొన్నం ప్రభాకర్ చేసిన వాఖ్యలు క్షమించరానివని, అవి అగ్రకుల దురహంకార పూరితమైనవని ఇలాంటి ధోరణి ఉన్న వ్యక్తి బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా తెలంగాణ మంత్రివర్గంలో అనర్హుడని గుర్తు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

### ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు



**గోదావరిఖని, జనంసాక్షి :**రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా రామగుండం కమిషనరేట్ లోని రామగుండం మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద సిఐ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ ఐ జి.హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది. హెల్మెట్ లేని వాహనాలను ఆపి వాహన దారులను కు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడం..వారిచే ప్రతిజ్ఞ చేయించారు. టు వీలర్ ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడే హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటానని వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. హెల్మెట్ లేకపోవడం వలన ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాపాయంజరుగుతుందనివారికిసీఐ.బి.రాజేశ్వరరావుతెలిపారు.

### సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రికి ఒక న్యాయమా



**ముత్తారం అక్టోబర్ 08(జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రికి మరో న్యాయమా.. అంటూ.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తోటి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ మంత్రి దళితుడైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ రాజ్యాంగాని పట్టుకొని దేశమంతా తిరుగుతుంటే తెలంగాణలో రాష్ట్ర మంత్రిగా ఉన్న దళిత నేత అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి విలువ లేకుండా పోయిందన్నారు.మంత్రి పరిస్థితే ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మంత్రి అడ్లూరిపై పొన్నం చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించడం లేదో ఈ అంతేకాకుండా రాష్ట్ర వ్యవహార ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వేధింపులకు గురిచేస్తూ నాయకులను బెదిరిస్తూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,రానున్న రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మ దహనం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**సైదాపూర్ అక్టోబర్ 8 (జనం సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో హుజురాబాద్ హుస్నాబాద్ ప్రధాన రహదారిపై ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పోడిశెట్టి అజయ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అసభ్య పదజాలంతో దూషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పొన్నం ప్రభాకర్ ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సైదాపూర్ ఇన్చార్జ్ మారేపల్లి శ్రీనివాస్ సైదాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ సీనియర్ నాయకులు గాదెపాక అశోక్ సీనియర్ నాయకులు రమేష్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బోధన్‌లో విద్యార్థి సంఘాల జేఏసీ ఏర్పాటు



**బోధన్, అక్టోబర్ 8 ( జనంసాక్షి ) :** బోధన్ డివిజన్ పరిధిలోని విద్యారంగ సమస్యలపై పోరాటాల నిర్వహించాలని బుధవారం విద్యా ర్థి సంఘాల జేఏసీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభ్యులం దరికీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని భావించి ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా డి నాగరాజు, కన్వీనర్ గా ఆర్ గౌతమ్ కుమార్, కో కన్వీనర్ గా సంజయ్ తల్లారే, మౌనిక, ప్రశాంత్, ప్రచార కార్యదర్శి మోసిన్, కమిటీ సభ్యులుగా నజీర్, వినోద్, శ్రీకాంత్, సంతోష్,, బాలరాజు, ప్రతాప్, రాజు, రాజేందర్, కిరణ్, సతీష్, జీవన్, మోహన్, రాజన్న, సాయినాథ్, మంగేష్, నాగేంద్ర సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు బోధన్ మదమాలాంచ జూనియర్ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని, సంక్షేమ హాస్టల్ భవనాల అద్దె బిల్లులు చెల్లించి, పక్కా భవనాలు నిర్మించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులకు వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలని విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని తీర్మానించడం జరిగింది.

## ట్రాస్మా జిల్లా అధ్యక్షుడిగా సుందర్




**ఆర్మూర్,అక్టోబర్8(జనంసాక్షి):**తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మె ంట్ అసోసియేషన్ (ట్రాస్మా) నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆర్మూర్ శ్రీ భాషిత స్కూల్ పోలపల్లి సుందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఆర్మూర్ పట్టణంలో శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్కిడ్ స్కూల్ నిజామాబాద్ ప్రతినిధి క్రాంతి ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు .నిర్మల్ జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు వేదం శ్రీనివాస్ రెడ్డి ఈ ఎన్నికలకు పరిశీలకుడిగా హాజరైనారు.జిల్లా వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలిపారు.

## అంబులెన్సులో మహిళ ప్రసవం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 08 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామానికి చెందిన నాప్పై అశోక్ భార్య విజయలక్ష్మి రెండవ కాన్పు నిమిత్తం అంబులెన్స్ కు ఫోన్ చేయగా బీర్కూర్ అంబులెన్స్ వెళ్ళింది. గర్భిణిని అంబులెన్స్ లో బాన్సువాడ మత-శిశు హాస్పిటల్ కు తీసుకెళ్తుండగా పురిటినొప్పులు అధికం కావడంతో కొల్లూర్ గ్రామ సమీపంలో అంబులెన్స్ ను ఆపి ప్రసవం చేయడం జరిగింది. ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది. దీంతో ఈఎంటీ రవి, పైలట్ సతీష్ లను అభినందించారు.





"తండ్రి సంకెపల్లి నాగేంద్రశర్మ కవి, తల్లి శారద గాయని. ఇద్దరి ప్రతిభాపాటవాలను పుట్టుకతోనే పుణికి పుచ్చుకున్నాడు, పెద్దకుమారుడు ఫణికృష్ణ. ఆరోతరగతిలోనే సినిమా ట్యూన్స్‌కు పాటలు కట్టడం ప్రారంభించాడు. ఇక వెనుదిరిగి చూడలేదు. ఓ వైపు చదువుతో పాటు పాటలు రాయడం, పాడడం కూడా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో అనేక ఎత్తుపల్లాలనూ చూసిన ఫణికృష్ణ చూపు చివరగా దర్శకత్వంవైపు మళ్లింది.



# కలం.. గళం
# కలబోసిన స్వరం

## దర్శకత్వం దిశగా ఫణికృష్ణ అడుగులు




పి.ఎస్.రవీంద్ర,
జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి (కరీంనగర్)

వేములవాడలో జన్మించిన ఫణికృష్ణ చిన్నతనం నుంచే సినిమా పాటల పట్ల ఆకర్షితుడయ్యాడు. ఆ ఆకర్షణ కొద్ది రోజులకే పరిమితం కాలేదు. అనుదినం ఆయనతో పాటు ఎదుగుతూనే ఉంది. పాటలు రాయడంతో పాటు పాడడం నిత్యకృత్యంగా మారింది. పదోతరగతి వరకు కరీంనగర్, హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్, వరంగల్ ఎన్ఐటీలో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఉద్యోగం చేరారు. రచనతో పాటు దర్శకత్వ రంగాలలో రాణించాలని తపన పెరిగింది. ఈ క్రమంలో ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రవృత్తినే వృత్తిగా ఎన్నుకున్నారు. పూర్తి సమయం కేటాయించి ప్రయత్నాలు ఉధృతం చేశారు.

ఫణికృష్ణ పాటలు 40 ఆల్బమ్స్‌గా వెలువడి ప్రజాదరణ పొందాయి. పది సొంత ఆల్బమ్స్ కూడా తయారు చేశాడు. పలు చిన్న సినిమాలకు పాటలు రాశాడు. వెబ్ సిరీస్‌లోనూ ఆయన పాటలకు ఆదరణ పెరిగింది. సినిమా పాటల విషయంలో సిరివెన్నెల పాటలు ఇష్టం కాగా, రామజోగయ్యశాస్త్రిని తన గురువుగా ప్రకటించుకున్నారు. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, కార్తిక్, అనుదీప్ పాటలు ఇష్టంగా పేర్కొన్నారు. రాయడం, పాడడంతో పాటు ఇటీవలే షార్ట్ ఫిల్మ్‌కు దర్శకత్వం వహించే అవకాశం కూడా కలిసి వచ్చింది.

ముమ్ముందు దర్శకత్వ పరంగా అవకాశాలు వచ్చినా అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఇందులో భాగంగా రచన, చిత్రానువాదంతో పాటు దర్శకత్వ బాధ్యతలు



**కొత్తవారికి అవకాశాలు పెరుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. ఇటీవలే ప్రముఖ దర్శకుడు సుకుమార్ తాను రాసిన పాటల రికార్డును విడుదల చేశారు. మరో పది విడుదలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.**

చేపట్టే దిశగా చర్చలు సాగుతున్నాయి. అవకాశాలు వస్తే తనను తాను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నానన్న ధీమా వ్యక్తం చేశారు. ఇకనుంచి జీవిత కాలం సినిమాయే పరమావధిగా కొనసాగుతానని చెప్పారు.

ఇటీవల కాలంలో విస్తృతంగా వస్తున్న పాన్ ఇండియా సినిమాల వల్ల నిర్మాణ భారం పెరిగినప్పటికీ, కాలానుగుణంగా వస్తున్న మార్పులను ఆహ్వానించక తప్పదని పేర్కొన్నారు. వీటి వల్ల ఒక రాష్ట్రంలో కాకపోతే మరో రాష్ట్రంలో ప్రజాదరణ పొందే అవకాశం ఉందన్నారు. చివరిగా ఓటీటీల వల్ల కూడా లాభాలు ఆర్జించే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. థియేటర్‌కు వెళ్లి చూసే



సమయాన్ని వెచ్చించే ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో ఇంటిల్లిపాది కూర్చున్న చోటే సినిమా చూసే అవకాశం ఏర్పడిందన్నారు. కొత్తవారికి అవకాశాలు పెరుగుతున్నాయని, ప్రస్తుత పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఇటీవలే ప్రముఖ దర్శకుడు సుకుమార్ తాను రాసిన పాటల రికార్డును విడుదల చేశారని తెలిపారు. మరో పది విడుదలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం తాను ఒక సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నామని, అది ఫలవంతం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో పాటు జీవన సహచరి గౌతమి ప్రోత్సాహం తనను ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎంపిక

**పెద్దపల్లి,అక్టోబర్ 08(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 న తేదీ రోజున జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే. తనీష్ (9వ తరగతి), జి. సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు (8వ తరగతి) సత్తా చాటారు.ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల ను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో




పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# మాదక ద్రవ్యాలు మత్తుపదార్థాలపై దుర్వినియోగ నివారణపై ప్రతిజ్ఞ

**సుల్తానాబాద్,అక్టోబర్ 08(జనంసాక్షి) :** మున్సిపల్ కార్యాలయములో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ ఫేర్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు దుర్వినియోగ నివారణ వాటి డిమాండ్ తగ్గించే కార్యక్రమం మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమము నివారించుటకై, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆద్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం చేశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలిమోద్దీన్, మున్సిపల్ సిబ్బంది ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ ఫేర్ సిబ్బంది. పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**పిట్లం అక్టోబర్ 07 (జనంసాక్షి)**
పిట్లం మండలం పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన వడ్డే దుర్గావ కు ఆర్థిక సాయం అందించారు. 2025-26 వ సంవత్సరం కు గాను లయన్స్ స్టిక్ సంవత్సరం మొదలు అయి బుధవారం నాటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం దుస్తులు నెలకు సరిపడే వంట సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ, రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, డిస్రిక్ చైర్మన్ కిషన్, లక్ష్మీనారాయణ సభ్యులు కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి చేసే సేవలు మన వ్యక్తిత్వానికి పునాదులవుతాయి

## క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :**
వ్యక్తిగత సేవ కార్యక్రమ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ 320జి గవర్నర్ లయన్ కోదండరాం సింహరాజు పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకలాపాలకు ప్రాధాన్యతనిచ్చే ఒక ప్రత్యేక దినోత్సవం పుష్కరించుకొని లయన్స్ క్లబ్‌లు వి సర్వ్ అనే నినాదంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది. లైన్స్ క్లబ్ సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తూ పేదవారికి అవసరమైన సమయంలో ప్రజలతో కలసి ఉండేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. సేవ చేయడం ద్వారా మన గ్రామంలో, సంఘంలో చిన్నచిన్న మార్పులు తీసుకురావచ్చు అనేందుకు ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం అందుకు నిదర్శనం అని తెలిపారు.ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం తోటి వారికి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కో ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, ఆది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ (ఇంచార్జ్) గా ఏ.సరిత బాధ్యతల స్వీకరణ

**పెద్దపల్లి,అక్టోబర్ 08(జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో (సెక్రెటరీ) గా పనిచేస్తున్న సరితకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు మేరకు పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ (ఇంచార్జ్) సెక్రటరీ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు.

# పాప చికిత్సకు మేము సైతం రూ 20 వేల ఆర్థిక సహాయం

**బోధన్, అక్టోబర్ 8 ( జనంసాక్షి ) :**



వేడినీడిలో పడిన పాప నిహాన్షికకు మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నవీన్ కుమార్ గైని 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. స్టేషన్ ఘన్పూర్ కి చెందిన కుమార్ యాదవ్ కూతురు నిహాన్షిక అనుకోకుండా వేడి నీటిలో పడడం వల్ల ఒళ్లంతా గాయమై ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్లో చికిత్స పొందుతూ చికిత్స కొరకు వారికి ఆర్థిక సహాయం కోసం అర్థించారు. దాంతో మేము సైతం సంస్థను సంప్రదించగా మేము సైతం స్వచ్ఛంద సేవాసంస్థ తరఫున 20వేల రూపాయలను విరాళంగా వారికి ఫోన్ పే ద్వారా పంపించారు. నిహాన్షిక త్వరగా కోలుకోవాలని సంస్థ తరుపున డా నవీన్ కుమార్ గైని ఆకాంక్షించారు.

# 2025-27 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి

**పెద్దపల్లి,అక్టోబర్ 08(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు.రెండేళ్ల కాలానికి లైసెన్స్‌లు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.వివరాలకు అధికారిక వెబ్‌సైట్ హెచ్ టి టి పి ఎస్//టి జి బి సి ఎల్.తెలంగాణ గౌ.ఇన్/టి ఎస్/ఇండెక్స్ పి హెచ్ పి /సైట్ లాగిన్ ను లేదా వివరాలకు డి.పి.ఈ.వో.. 8712658814, ఎస్.హెచ్.ఓ పెద్దపల్లి... 8712658817, ఎస్.హెచ్.ఓ రామగుండం... 8712658818, ఎస్.హెచ్.ఓ సుల్తానాబాద్... 8712658819, ఎస్.హెచ్.ఓ మంథని... 8712658820 నెంబర్లలో సంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రజలకు బాకీ పడ్డ హామీలను కార్డులతో పంపిణీ

## ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోవినూత్న ప్రచారం

**ఆర్మూర్,అక్టోబర్ 8(జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేయని హామీలను కార్డులతో బుధవారం వినూత్న ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకాని 420 హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అర్హులందరికీ 24 నెలల బాకీలను చెల్లించాలని లేకపోతే ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ దగా కోరు పాలనకు బుద్ధి చెప్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్వసమాజ్ అధ్యక్షులు సుంకరి రవి,మాజీ సొసైటీ చైర్మన్ ఈగ గంగాధర్,ఆర్మూర్ సొసైటీ వైస్ చైర్మన్ నర్మే నవీన్,యువజన అధ్యక్షులు గుంజల పృథ్వి రాజ్,అగ్గు క్రాంతి,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు జన్నాపల్లి రంజిత్,సీనియర్ నాయకులు మీరా శ్రవణ్,ఇందూర్ విజయ్,మైనార్టీ నాయకులు అర్షద్,లతీఫ్,రహ్మాద్ భాయ్,శైఫ్,చరణ్, ప్రితం తదితరులు పాల్గొన్నారు.

